**కథ**

''హలో! ప్రసాద్‌గారు ఉన్నారాండీ?'' ఫోన్‌లో అవతలి వ్యక్తి ప్రశ్నించినప్పుడు 'లేరండీ! ఆఫీసుకెళ్లారు'' అని నా శ్రీమతి జవాబిచ్చినప్పుడు- వెంటనే ఆ వ్యక్తి- ''ఆయనకు కంగ్రాచ్యులేషన్స్ చెప్పండి. మా హాలీవుడ్ రిసార్ట్స్ కంపెనీ నిర్వహించిన డ్రాలో ప్రసాద్‌గారు గిఫ్ట్ హేంపర్ గెల్చుకున్నారు. కాబట్టి రెండు రోజుల్లో మా ఆఫీసుకు వచ్చి గిఫ్ట్ హేంపర్‌ని తీసుకెళ్లమని చెప్పండి. మా అడ్రస్ స్ట్రీట్ నెం.8, ఖైరతాబాద్, హైదరాబాదు'' అని చెబుతున్నప్పుడే శ్రీమతి ఊహాలోకాల్లో విహరించసాగింది.

# గిఫ్ట్ హేంపర్

సాయంత్రం నా రాకకోసం వెయ్యి కళ్లతో ఎదురుచూడసాగింది.

ఇక ఇంట్లో ప్రవేశించకుండానే గుమ్మం దగ్గర ఆపేసి- ''ఏమండోయ్! మీకో గుడ్‌న్యూస్. అదేమిటో ఊహించండి చూద్దాం'' అని అడిగింది.

నేను ఉలిక్కిపడ్డట్టుగా చూసి ''కొంపదీసి మళ్లీ...'' అని కూనిరాగాలు తీస్తుంటే బుంగ మూతి పెట్టి ''అదేం కాదులెండి'' అని సిగ్గుతో తల వంచుకుని చెప్పింది.

''ఆ గుడ్‌న్యూస్ ఏమిటో ఊహించలేనుగానీ నువ్వే చెప్పేయ్ డార్లింగ్'' అని ప్రాధేయపడ్డాను.

వెంటనే శ్రీమతిగారు గొంతు సవరించుకుని- ''మీరు ఓ కంపెనీ నిర్వహించిన లక్కీ-డ్రాలో గిఫ్ట్ హేంపర్ గెల్చుకున్నారు. పోనీ ఆ కంపెనీ పేరేమిటో చెప్పుకోండి చూద్దాం'' అని చివర్లో మరో సవాల్ విసిరింది

ఎంత ఆలోచించినా సరే ఆ కంపెనీ ఏమిటో ఊహించడానికి నా దగ్గర ఎలాంటి లక్కీ-కూపన్లూ లేకపోవడంతో ఊహించడానికి సాధ్యపడలేదు.

ఆడదాని నోట్లో నువ్వుగింజ దాగదన్నట్టుగా శ్రీమతికి పొంగుకొస్తున్న ఆనందాన్ని ఆపుకోలేక ''హాలీవుడ్ రిసార్ట్స్ కంపెనీ నిర్వహించిన డ్రాలో మీరు గిఫ్ట్ హేంపర్‌గెల్చుకున్నారని వాళ్లే ఫోన్ చేసి చెప్పారు'' అని తనే చెప్పినప్పుడు అంతకు ముందెన్నడూ ఆ కంపెనీ పేరు వినని నాకు ఆశ్చర్యం కలిగింది.

వెంటనే శ్రీమతి నా గుండెలపై వాలి ''రేపు ఉదయం వాళ్ల ఆఫీసుకి వచ్చి గిఫ్ట్ హేంపర్ కలెక్ట్ చేసుకోమని అడ్రసు ఇచ్చారు కాబట్టి రేపు మీరు ఆఫీసుకు సెలవు పెట్టండి. ఆ గిఫ్ట్ ఏమిటో చూడాలని నా మనసు తహతహలాడుతోంది'' అని ప్రాధేయపడుతున్నట్టుగా కోరగానే అందుకు ఒప్పుకున్నాను.

'అసలీ హాలీవుడ్ రిసార్ట్స్ కంపెనీ పేరే ఎప్పుడూ వినలేదే? అలాంటిది వాళ్లు నాకు బహుమతి ప్రకటించడమేమిటబ్బా? అసలు వాళ్లకి నా ఫోన్ నెంబరు, అడ్రసు ఎలా తెల్సిందంటావ్?'' అన్న సందేహాన్ని శ్రీమతి దగ్గర వ్యక్తపరిచాను.

'ఎలాగోలా మన అడ్రసు తెల్సిందిలెండి. అయినా గిఫ్ట్ ఏదో ఇస్తాం అంటుంటే వద్దంటారేమిటి? ఇలాగైతే మీతో ఈ సంసారాన్ని లాగినట్టే! గప్‌చుప్‌గా వాళ్లిచ్చిన గిఫ్ట్‌ని తీసుకుని వచ్చేయడమే మన పని'' సలహా ఇచ్చింది.

★ ★ ★

మర్నాడు ఉదయం ఇద్దరం కలిసి హాలీవుడ్ రిసార్ట్స్ కంపెనీ అడ్రసు వెతుక్కుంటూ వెళ్లగానే ఆ కంపెనీ మేనేజర్ సాదరంగా లేచి నిలబడి నవ్వుతూ లోపలికి ఆహ్వానించాడు. ఆయన వెంటనే కాలింగ్ బెల్ నొక్కి ఆఫీస్ బాయ్‌ని పిలిచి- ''నిన్న మనం నిర్వహించిన కంప్యూటర్ డ్రాలో వీరికి వచ్చిన గిఫ్ట్ హేంపర్ పట్రా'' అని ఆజ్ఞాపించాడు.

ఆ తరువాత మేనేజర్ మావైపు తిరిగి- ''మేం ఎవరో మీకు తెలీదు. అలాంటిది మా కంపెనీ నిర్వహించిన డ్రాలో మీకెలా బహుమతి వచ్చిందన్న సందేహం మీకు రావచ్చు. మేం టెలిఫోన్ డైరక్టరీ నుంచి ఆల్ఫాబెటికల్ ఆర్డర్‌లో కొంత మంది టెలిఫోన్ నెంబర్స్ తీసుకుని లక్కీ-డ్రా తీయగా అందులో మీకు ప్రయిజ్ వచ్చింది'' అంటూ అడగకుండానే సందేహాన్ని తీర్చాడు.

''థాంక్యూ సార్'' అని కృతజ్ఞతలు తెలియజేశాను భారంగా.

శ్రీమతి కళ్లు గిఫ్ట్ హేంపర్ కోసం ఆత్రుతగా ఎదురుచూడడాన్ని గమనించాను.

ఇంతలో మేనేజర్ నవ్వుతూ- ''ఆఫీస్ బాయ్ గిఫ్ట్ హేంపర్ తెచ్చేలోపల మీరు మా హాలీవుడ్ రిసార్ట్స్ కంపెనీ గురించి చెప్పాల్సిన బాధ్యత నాకుంది. మా కంపెనీ వారు తిరుపతి, పుట్టపర్తి, షిర్డీలాంటి పుణ్యక్షేత్రాల్లోనే కాకుండా ఊటీ, కొడైకెనాల్, మైసూర్, జైపూర్ లాంటి అనేక చోట్ల మా హాలీవుడ్ రిసార్ట్స్ కలిగి ఉన్నాయి. వాటి వివరాలన్నీ ఈ పాంప్లెట్‌లో ఉన్నాయి'' అంటూ ఓ పాంప్లెట్ అందించాడు.

గిఫ్ట్ హేంపర్‌పై ఉన్న ఆశతో ఎంతో ఆసక్తిగా ఉన్నట్టుగా ఆ పాంప్లెట్‌లోని వివరాల్ని శ్రద్ధగా మనసులో చదవసాగాను.

హాలీవుడ్ రిసార్ట్స్ మేనేజర్ టై సవరించుకుంటూ ''మా పాలసీ వెరీ సింపుల్ సార్. రెండు సంవత్సరాల్లో డెబ్బయ్ ఐదు వేలు కట్టి శాశ్వత సభ్యత్వం పొందినప్పుడు ఆయా ప్రాంతాల్లో సంవత్సరానికి వారం రోజులపాటు మీరు మీ కుటుంబ సభ్యులతో మా రిసార్ట్స్‌లో ఉండవచ్చు. ముందుగా మీరు రెండు వేలు కట్టి మీ పేరుని రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చు'' అంటూ అసలు పాయింట్‌కి వచ్చేశాడు.


అప్పటికి ఇంకా గిఫ్ట్ హేంపర్ రాకపోవడంతో చొరవ తీసుకుంటున్నట్టుగా నటిస్తూ- ''ఒకవేళ మేం మీరిచ్చిన ఆఫర్ అంటే ఏ ఏడాదయినా వారంరోజులపాటు రిసార్ట్స్‌ని ఉపయోగించుకోకపోతే దానికి బదులుగా మీ కంపెనీ మాకేం ఇస్తుంది?'' అని సందేహాన్ని వ్యక్తపరిచాను.

''ఆఫ్‌కోర్స్! మీ సభ్యత్వం పాతిక సంవత్సరాల దాకా వుంటుంది. ఆ తర్వాత సంవత్సరం వెళ్లొచ్చు'' అంటూ పాయింట్ దాటవేశాడు మేనేజర్.

''ఒక వేళ ఉపయోగించుకోకపోతే డబ్బు రూపంలో ఎన్‌క్యాష్ చేసుకునే ఆస్కారం ఏమైనా ఉంటే ఎంత ఇస్తారు?'' అన్న సందేహాన్ని మళ్లీ వ్యక్తపరిచాను.

నిజానికి ఆ క్షణంలో మేనేజర్ ముఖంలో నెత్తురు చుక్కలేదు.

మేనేజర్ కాసేపటికి తేరుకుని- ''ఆఫ్‌కోర్స్! ఆ విషయం గురించి మా కంపెనీ ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. మీ సలహా కూడా చాల



మంచిది. దాని గురించి కూడా ఆలో చిస్తాం'' అని భరోసా ప్రకటించాడు.

''ప్రతి సంవత్సరం తిరుపతి వెళ్లలేం కదా! సాధారణంగా మనవాళ్ సెలవులు ఇస్తే బంధువుల ఇళ్లకి వెళ్లడానికి ꠰యత్నిస్తుంటారు. ఇలా టూర్ వెళ్లే అలవాట చాలా తక్కువ'' అని సలహా ఇచ్చాను.

''అఫ్‌కోర్స్! మీర ) దాంట్లో నిజం లేకపోలేదు. చాలామంది అ ' టూర్ ఎందుకెళ్లరంటే టూర్‌లో కనీస సౌకర లు అవీ సరిగ్గా ఉండవుగా బట్టి. కానీ రిసార్ట్స్ ః ్చాక మనవాళ్ల ఆలోచనా దృక్పథం చాలా మా ంది'' అని వివరించాడు మేనేజర్.

ఇంతలో ఆఫీస్ బ య్ రెండు చేతులతో బ్రీఫ్ కేస్ అంత ప్యాకింగ్ తె ) మేనేజర్ బల్లమీద మా ముందు పెట్టాడు.

ఆ ప్యాకింగ్‌ని చూసి శ్రీమతి కళ్లు 'జిగేల్' మని మెరిశాయ

ప్యాకింగ్ కావడం వల్ల అందులో ఉన్న గిఫ్ట్ ఏమిటో ఊహించడా కి చాలా కష్టంగా ఉంది.

ఎదుటి వాళ్ల బ హీనతలమీద వ్యాపారం చేయడమే లక్ష్యంగా ెట్టుకున్న మేనేజర్ మరోసారి ప్రయత్నిస్తూ- ''మీమీద ఎలాంటి ఒత్తిడి ఉండదు సార్! వెరీ సింపుల్ మెథడ్ సార్. ఇప్పుడు రెండు వేలు కట్టారంటే మిగిలిన సొమ్ము మీకు నచ్చిన వాయిదా పద్ధతుల్లో కట్టుకోవచ్చు. అంతేగానీ నెల నెలా ఇంత కట్టాలన్న నిబంధనలేవీ లేవు'' అని ఎంతో వినయంగా చెప్పాడు.

''కానీ డెబ్బయ్ ఐదు వేలకి మాకు వచ్చే రిటర్న్స్ ఏమీ కనబడడం లేదు కదాసార్!'' అని సందేహాన్ని అతని ముందుంచాను.

''భలేవారే సార్! రిటర్న్స్ రావడానికేం ఉందని? ఉదాహరణకి మీ డెబ్బయ్ ఐదు వేల రూపాయల్నే ఏ జాతీయ బాంకులో సంవత్సర కాలానికి డిపాజిట్ చేసినా ఎంత వస్తుందని? మూడు వేల రెండొందలు. అదే పోస్టాఫీసులో అయితే ఏడు వేల మూడొందలు రావచ్చు. అంత కంటే ఎక్కువ వడ్డీ ఇంకెక్కడా రాదు. ఇంతకంటే ఎక్కువ వడ్డీ ఇచ్చేది ఏదైనా ఉందంటే కృషి బ్యాంక్ లాంటిదేగానీ మరొకటి కాదు. పోనీ ఎక్కడ పెడితే ఇంతకంటే హై రిటర్న్స్ వస్తాయో మీరే చెప్పండి? కానీ రిసార్ట్స్ మేం బయటవాళ్లకి అద్దెకిచ్చినప్పుడు రోజుకి రెండు వేలు వసూలు చేస్తాం. దాని ప్రకారం మీరు పధ్నాలుగు వేల రూపాయల ఆదాయాన్ని పొందుతున్నట్టేగా'' అని ఎంతో ఉద్వేగంతో చెప్పాడు మేనేజర్.

''మీరన్న దాంట్లో నిజం లేకపోలేదు. డెబ్బయ్ ఐదు వేలు కట్టి మీ దాంట్లో సభ్యత్వం తీసుకున్న పాపానికి ప్రతి ఏడాది మరో పాతిక వేలు ఖర్చు పెట్టుకోవాల్సి వస్తోంది కదా''

అంతే! మేనేజర్ ఏవేవో స్కీములు వాటి ఫలితాల గురించి ఎక్క ుంచి ఇంకెక్కడికో టాపిక్స్ జంప్ చేసుకుంటూ ెర సుత్తి కొట్టడం మొదలెట్టాడు.

నిజానికి ఆ హాలీవుడ్ రిసార్ట్స్‌లో సభ్యత్వం తీసుకోనిదే ఆ గిఫ్ట్ హేంపర్‌ని తీసుకెళ్లనిచ్చేట్టుగా కనబడలేదు ఆ మేనేజర్.

శ్రీమతి కళ్లలో కన్నీళ్లు కనబడ్డాయి.

ఆమెను సంతోషపెట్టడం కోసం రెండు వేలు కట్టి హాలీవుడ్ రిసార్ట్స్‌లో సభ్యత్వం తీసుకోక తప్పలేదు.

నిజానికి రెండు వేలు కట్టి ఆ గిఫ్ట్ హేంపర్ పేరుతో ఆ ఐటమ్‌ని కొనుక్కున్నట్టయింది.

ఆ గిఫ్ట్ హేంపర్‌ని తీసుకుని ఆటో రిక్షా ఎక్కగానే మా ఆవిడ ఆత్రుతగా ఆ ప్యాకింగ్ విప్పి నిర్ఘాంతపోయింది.

అందులో 'వాల్‌క్లాక్' అందంగా ప్యాక్ చేసి ఇచ్చారు.

వంద రూపాయల వాల్‌క్లాక్ కోసం రెండు వేలు కట్టి హాలీవుడ్ రిసార్ట్స్‌లో మెంబర్ కావడం అంటే భవిష్యత్తులో డెబ్బయ్ ఐదు వేలు కట్టడానికి కమిట్ కావడం లేదా రెండు వేల రూపాయలకి వంద రూపాయల వాల్‌క్లాక్ కొనుక్కోవడం చూస్తుంటే నిజానికిది గిఫ్ట్ హేంపర్ కాదు గిఫ్ట్ హేమర్ (సుత్తి) లాగా కనిపించింది.

✪

**మద్దూరి మణి ప్రసాద్**